# అమ్మమ్మ కథ

## కొడవటిగంటి కుటుంబరావు

మా శంభుగాడూ తలోదరి వాళ్ళ అమ్మమ్మను కథ చెప్పమని వేధించటం నాకు వినిపించింది.

ఈ ఒక్కముక్కా వివరించటానికి కొన్ని విషయాలు చెప్పాలి.

మా అత్తగారు మాతోటే ఉంటున్నది. ఆవిడ కిద్దరు కూతుళ్ళు. నా భార్య చిన్నది. మావదినెగారిని పోపూరిచ్చారు. అయితే వాళ్ళు పోపూర్లో ఉండడం లేదు. బొంబాయిలో ఉంటున్నారు. నా వడ్డకుడికి రెక్కాడితేగాని డొక్కాడదు. అందులో కూడా రెక్కాడటం జాస్తీ, డొక్కాడటం కాస్త తక్కువాను. పెళ్ళినాటికి అతనికి కాస్త పొలమూ పుట్రా ఉండేది. పెళ్ళయాక ఆ కాస్తా హరించుకుపోయింది. మా వదినెగారి పాదం విషాదమని అత్తవారు విసుక్కున్నారు. దరిద్రుణ్ణి చేసుకున్నదని మా అత్తగారు కూడా తాను పెద్దకూతురిపైన చిరాకుపడి తనకున్న నాలుగెకరాల "పసుపూ కుంకుమా"తోసహా మా దగ్గిరికి వచ్చేసింది. లేనివాడికెవరిస్తాడు. మొగుడుపోయిన ఆవిడకి తన "పసుపుకుంకుమ" పొలంతో రుణం తీరపోయినట్టయి. దాన్ని ఏ కూతురికిద్దామని, ఎరిగిన వాళ్ళందరితోనూ సంప్రతించి ఆలోచన చేసింది. ఇద్దరికి చెరిసగం ఇవ్వమని చాలామంది సలహా ఇచ్చారు. అంత ధర్మబద్ధంగా పనిచేసి అనామకురాలిగా ఉండటం "ఆస్తి" గల ఏ ఆడదానికి ఇష్టముంటుందిగనకనా ?

తల్లికోసం మా వదినెగారు మహాతహతహలాడింది. మొగుడుతెచ్చే మూడువందలతో వాళ్ళ సంసారం ఏ మాత్రమూ సుఖంగా జరగటం లేదు. అందులో వందపైచిలుకు ఇంటి అద్దెకూ కరెంటుకూ పోనేపోతుంది.

కొందరి అదృష్టం అలా ఉంటుంది. యుద్ధానికి ముందు మా వడ్డకుడు బెజవాడ రైసు మిల్లులో పనిచేశాడు. అప్పుడూ అతని జీతం చాలీ చాలకుండానే అఘోరించింది. ఇట్లా కాదని మద్రాసులో ఒక ఉద్యోగం సంపాదించుకుని అక్కడికి మకాం మార్చాడు. పద్నాలుగు మాసాల వ్యవధిలో మా వదినెగారు ఇద్దరు పిల్లల్ని కని ఆ జీతం రాళ్ళు చాలీ చాలకుండా చేసింది.

తరువాత ఈ బొంబాయి ఉద్యోగమూ, మరి ముగ్గురు పిల్లలూ దారిద్ర్యమూ — మా వడ్డకుడి అదృష్టంలో ఏమీ మార్పు లేదు. చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్టుగా, మా వడ్డకుడు ఆరో పిల్ల కూడా పుట్టాక ఆపరేషను చేయించుకొని ఫామిలీ ప్లానింగు అనబడే కుటుంబ నియంత్రణ అమలు జరిపాడు.

చెప్పొచ్చిందేమిటంటే, తన తల్లి తాలూకు నాలుగెకరాలూ తన పేరే పెట్టించేసుకుందామని మా వదినెగారు భగీరథ ప్రయత్నం చేసింది.

"దాని దురాశ చూశావుటేవ్ ?" అన్నది మా అత్తగారు మా ఆవిడతో.

"ఒక చెంప జరగక చస్తుంటే దురాశ అంటావేమిటి ?" అని మా ఆవిడ తల్లిని కోప్పడింది. తెలుగు వాళ్ళకు దుఃఖం చాలా ఇష్టం. కాలువాను దుఃఖాలున్న అన్నట్టే ఆశను దురాశ అంటారు. అభిమానాన్ని దురభిమానమంటారు.

"అయితే, ఆ కాస్తా దానికిచ్చేసి నీ నోటా నీ పిల్లల నోటా కరక్కాయ కొట్టనా ?" అన్నది మా అత్తగారు అంత దురన్యాయం ఆలోచిస్తనే తనకు కంపరంగా వున్నట్టు.

మా ఆవిడ తలి మీద విసుక్కుని. "నీ పొలం లేకపోతే మేం కరక్కాయలు తినంలే. ఆ ముష్టి పొలాన్ని పట్టుకుని ఊరేగక దానికిచ్చేసి విశ్రాంతిగా కూర్చో" అన్నది.

"అయితే నీకక్కర్లేదంటావ్ ?" అన్నది మా అత్తగారు బెదిరింపుగా.

వద్దు

"నిజంగా వొద్దా ?

"వద్దు మొర్రో అంటుంటేని కాదుటమ్మా ?"

అంటే తన ఆస్తిని మా ఆవిడకే ఇవ్వాలని మా అత్తగారు నిర్ధారణ చేసింది.

నాకు మామూలు మనుషుల మనస్తత్వమే అర్థం కాదు. ఉబెకివు నవల ప్లాటు లాంటి మా అత్తగారి మనస్తత్వం ఏ మర్ధమవుతుంది? దేహీ అని అడగనివాళ్ళే ఎక్కువ పాత్రత గలవాళ్ళని ఆవిడ ఉద్దేశమేమో. లేకపోతే, తన చిన్న కూతురికి తన మీద గురి తక్కువగా ఉన్నట్టు గ్రహించి, మరింత గౌరవం సంపాదించగలందులకు తన పొలాన్ని ఇవ్వాలని నిశ్చయించిందేమో. పెద్ద కూతురు — ఆ నాలుగెకరాల కోసమే కావచ్చుగాక — తల్లిని దేవుడల్లే చూసింది. అలా చూసే ఆవిడ తల్లికి లోకువయిందేమో నాకు తెలీదు.

మా ఆడకు నాలో నమ్మకం లేకముందుగానే హెచ్చరించింది:

"మా అమ్మ మీతో చెబుతుంది. తన ఆస్తి నా పేర పెట్టబోతున్నానని మీరు ఎగిరి చంకలు గుద్దుకోక గుంభనగా ఉండండి. ఆస్తి నీ పేర పెడతానే." అంటుందిగాని, ఆస్తి నాపేర పెట్టదమూ కాదు. పాడూ కాదు. ఆ పొలంమీద ఏటా ఆరేడు వందలు వస్తాయి. వాటిని తెచ్చి నా ఒళ్ళో పోసి తాను వచ్చి నా నెత్తి నెక్కి కూర్చొంటుంది. ఈ పీడ ఎట్లా వదిలించుకోవాలో నాకు తోచటం లేదు."

"పెద్దది వచ్చి మనదగ్గిర ఉంటానంటే వదంటామా? డబ్బియ్యకపోయినా ఉంచుకోవచ్చునే?" అన్నాను.

"ఆవిడ రాకుండా ఉంటే ఎదురు డబ్బిస్తాను. మీ కేం చెబుతారు? అత్తగారని మీకు మోజైతే నాకేమీ లేదు" అన్నది మా ఆవిడ.

చెప్పు ఎక్కడ కరిచేదీ తొడుక్కున్నవాడికే తెలుస్తుందని నేను ఒప్పుకుంటాను. మా అత్తగారు నా నరాలమీది కేనాడు రాలేదు. కాని మా ఆవిడ మాత్రం తన తల్లితో అంత బాగా వేగలేనిమాట నిజం. మా అత్తగారు రెండే రెండు మాటలు అనేసరికి మా ఆవిడకు ఊపిరి అందకపోవటమూ, కళ్ళు మెరవటమూ, గొంతుకేదుపోవటమూ నేను కళ్ళారాచూసి నేను రహస్యంగా మందలించాను కూడా.

"ఆవిడ మీద నీ కేదో శత్రుత్వం. ఉత్త పుణ్యానికెందుకట్లా ఆయాసపడిపోతావు? ఆవిడ ఏమన్నదని?" అన్నాను.

"మీకు తెలీకపోతే ఊరుకోండి. ఆవిడ మనస్సులకు తొడపాశం పెడుతుంది", అన్నది మా ఆవిడ. మనస్సుకు తొడపాశం పెట్టటమనేది నేను మా ఆవిడనోటే విన్నాను.

మా ఆవిడ కూడా భగీరథ ప్రయత్నమే చేసింది. తల్లిని దూరంగా ఉంచటానికి. మా అత్తగారు సామాన్యురాలు కాదు. ఇద్దరు కూతుళ్ల భగీరథ ప్రయత్నాలనూ వ్యర్థంచేసి మా ఇంటికి వచ్చేసింది.

"నువు మీ అమ్మను రెండు చేతులూ చాచి ఆహ్వానించి ఉంటే ఆవిడ రాకపోనేమో" అన్నాను.

"ఈ మాట ముందే చెప్పకపోయారా, ఇన్నాళ్ళూ ఏం చేస్తున్నారు ?" అన్నది మా ఆవిడ

మా వడ్డకుడి కుటుంబ నియంత్రంలాగే నా సలహా కూడా గతజలసేతుబంధనమయింది.

* * * *

మా ఆవిడ ఓడిపోయినా నేననుకున్నా మా అత్తగారు గెలిచాననుకున్నట్టు కనపడలేదు. ఆవిడ మనస్తత్వంలో నాకు కనిపించిన తిరుగుడు అదే. మరొకరైతే విజయగర్వంతో తృప్తిపడేవారు. కాని ఆవిడ మటుకు మధ్యమధ్య మా ఆవిడకు పరీక్ష పెట్టేది "పాపం, అది ఆ బొంబాయిలో ఆ దరిద్రుడితో ఏం అగచాట్లు పడుతోందో. దాన్ని చూడాలని పిస్తుందే" అనేది.

వెంటనే మా ఆవిడ "వెళ్ళాలని ఉందనక




పోతే వెళ్ళి చూసి రాగాదు ఇక్కడ రైలెక్కి అక్కడ దిగటమేగా ?" అనేది.

"రైలైతే మాత్రం దూరభారం కాకుండా పోతుందా ? పైగా, అదేం పట్నం. అవేం కార్లు, ఒకసారి వెళ్ళాగా ?" ఏ క్షణాన ఏ కారు మీదిగా పోతుందోనని భయపడి వచ్చాననుకో."

"నీకు అక్కమీద అంత జాలి ఉంటే ఒక ఏడాది అయివేజు దానికి పంపరాదూ ?" అన్నది మా ఆవిడ ఒకసారి.

మా అత్తగారు అంకిళ్ను నొక్కుతువి.

"మీ మీద పడి తింటూ దాని కెక్కడ డబ్బు పంపనే ? హవ్వ" అన్నది.

"నీకింత తిండి పెట్టలేమంటావా ఏమిటి? లేక మేం హోటలు నడుపుతున్నామని నీ ఉద్దేశమా ?" అన్నది నా భార్య రెచ్చిపోయి.

"చూశావా, చూశావా ? నేననని మాటలు కూడా ఎట్లా కల్పిస్తోందో ?" అన్నది మా అత్తగారు అశరీర ధర్మసాక్షితో

"డబ్బుకూ, తిండికీ ముడిపెట్టింది నువ్వా. నేనా ?"

మా అత్తగారు పక్షం మారేసి. "పోనా లనుకుంటే మాత్రం చెంబుగాణ్ని. ట్టి ముండనూ వదిలి ఎట్లా ఉండనే ?" అన్నది.

ఇక్కడ రెండు విషయాలు స్పష్టం చెయ్యాలి. మా అత్తగారు తన డబ్బు మేం తింటున్నామని మనస్ఫూర్తిగా నమ్మిం మోగాని, నేనేనాడూ అనుకోలేదు. ఆ డబ్బు ఆవిడ చేతి మీదుగానే ఖర్చయ్యేది ఒకసారి నగలు కొనేది (నాకు పనికివచ్చే ధోవతులుగాని, పాంటు, షర్టు గుడ్డలుగాని ఏనాడూ కొనలేదు;

మచ్చయైన ముద్రణ, ముద్దులొలికే నూతన
శిల్పసంపద అవును అందుకు అనుభవం,
అపూర్వ నైపుణ్యం కారణం ఉన్నత
ప్రమాణాలకు, ఉత్తమ ముద్రణకు
పర్యాయ పదం:

## స్వతంత్ర ఆర్టు ప్రింటర్స్,

విజయవాడ-4. ఫోన్ : 4336.



# "ఆంధ్రజ్యోతి" సచిత్ర వారపత్రికకు శుభాకాంక్షలు

## మా నూతన ప్రచురణలు.

### కొత్త నవలలు

| | |
|---|---|
| నీలాంటి ఒకరు : జయకాంతన్ | 2.00 |
| మంగళసూత్రం : ప్రేమచంద్ | 1.00 |
| విరిగిన విగ్రహాలు : కిషన్ చందర్ | 2.50 |
| జైత్రయాత్ర : " | 2 25 |
| లోకసంచారి : రాహుల్ సాంకృత్యాయన్ | 2.50 |
| మజిలీ : ఇచ్ఛాపురపు రామచంద్రం | 3.50 |
| ప్రేమజ్యోతి : ఛకోవ్‌స్కీ (రెంటాల) | 4.00 |
| లాడ్జింగులో ఒక రాత్రి : కొనరాజు శేషయ్య | 3.00 |
| ముక్తి : పెద్దిభొట్ల సుబ్బరామయ్య | 2.50 |
| డాక్టరు కథ డాక్టరు చాగంటి సూర్యనారాయణమూర్తి | 2.50 |
| మారిన విలువలు : ద్వివేదుల విశాలాక్షి | 3.00 |
| అతడు - ఆమె ; ఉప్పల లక్ష్మణరావు | 6.00 |
| సత్యప్రభ : వాసిష్ఠ | 6.00 |
| సుశీల : విడమర్తి సత్యనారాయణ మూర్తి | 6.00 |
| వాహిని : శహారి, శాలివాహన | 2.50 |
| రంగభూమి : ప్రేమ్‌చంద్ | 2 50 |
| సంఘర్షణ : త్రివేణి | 3 00 |
| నీడలూ, జాడలూ : పోరంకి దక్షిణామూర్తి | 3.50 |

### కొత్త కథాసంపుటాలు

| | |
|---|---|
| ఆమె కోరిక : ద్వివేదుల విశాలాక్షి | 2.50 |
| నిష్ఠ : పెద్దిబొట్ల సుబ్బరామయ్య | 3.00 |
| నాకు చచ్చిపోవాలనివుంది. : ముప్పాళ రంగనాయకమ్మ | 3.00 |
| అమ్మ " | 2.50 |

### నాటకాలు — నాటికలు

| | |
|---|---|
| జంటపక్షులు : ధారా రాధాకృష్ణమూర్తి | 0.75 |
| అహింసా మూర్తులు : కొరెపు అప్పలస్వామి | 1.00 |
| శిక్షార్హులు : సుంకర సత్యనారాయణ | 0.75 |
| అతిథి (రాతిమనిషి) : ఆదివిష్ణు | 2 00 |
| శ్రీరంగనీతులు : వల్లమూడి సీతారామారావు | 2.00 |

పోస్టేజి అదనం — ప్రతులకు:

## విశాలాంధ్ర ప్రచురణాలయం,

ఫోన్ నెం. 4949.

ఏలూరు రోడ్డు, విజయవాడ-2.

ఒక్కసారి కొన్నా నేనావిడ ఋణాన పోయినట్టు బాధపడి ఉండేవాణ్ణి. ప్రతి నాటకానికి, సినిమాకూ టిక్కెట్లు దొరికేది ఇరుగు పొరుగు వాళ్ళకు అప్పు ఇచ్చేది ఏ మొహమాటం లేనేది. నిజంగా ఆవిడ ఖర్చు ఆవిడ భరించుకుంటుంటే ఆవిడ ఉన్నందుకు నాకు అదనపు ఖర్చు కానవసరం లేదు. కాని అప్పుడూ వచ్చింది.

'మీ అమ్మ ఒక్క తెగిదా వచ్చింది. మన ఇంటి ఖర్చు దాదాపు రెట్టింపయిందేమి?" అని నేనూ మా ఆవిణ్ణి అడిగితే "అవకాశం దొరికింది రోజూ పిండి వంటలు చేస్తానంటుంది. నూనె, నెయ్యీ మంచి నీళ్ళలాగా వాడేస్తుంది. ప్రతి పూజ ఎక్కడ అడ్డు పడనూ, అప్పడాలు కాలరావడం, వేయించాలట. అప్పటికీ ఏదో వంక చెప్పి అడ్డుపడుతూనే ఉన్నాను. నాకుమతి పోతున్నది ఆవిడతో రోజుకు తొంభై వాదాలాడేస్తున్నాను.' అన్నది.

ఇక రెండవ సంగతి—మా పిల్లలంటే ఆవిడకు ముద్దు నేను నమ్మను వాళ్ళు మా అత్తగారిని చాలా అసహ్యమైన మాటలన్నీ అంటారు. మరీ మా తలోదరి నోటికి హద్దూ పద్దూ లేదు. దానికి మేం బారసాల చేసి పేరంటూ పెట్టలేదు. అది అందరినీ తన పాటతో కొలుస్తుంది. దానికి మూడు చాకులెటీ. న వాళ్ళకన్నా నాలుగిచ్చిన వాళ్ళు ఎక్కువ మంచివాళ్ళు. తాను తినేది అబు కుట్టైనా రెండు పిప్పర్మెంటు కూచున లెక్క పెట్టి, కుర్రాడి కూడా లెక్క పెడతానంటుంది. చూసి చూసి దానికి తలోదరి అని పేరు పెట్టాను. "తలోదరి ఏమిటి?" అని మా ఆవిడ అడిగితే దాని తలలో ఉదరం ఉందో, ఉదరంలో తల ఉందో ఇంకా తేలలేదు గాని, అది తలోదరి మటుకు అవును" అన్నారు.

మా అత్తగారు మొట్టమొదటిసారి దాన్ని

# అమ్మమ్మ కథ

నెలల పిల్లగా చూసి, 'దీని కేం పేరుపెట్టారే?' అని అడిగితే, మా ఆవిడ 'నీ పేరే పెట్టాం' అనేసింది. ఆవిడ నమ్మింది.

కాని మేం దాన్ని "తలోదరీ", "తలా", "ఉదరం" అని పిలుస్తుంటే పిల్ల పలకటం చూసి ఆవిడ "నా పేరు పెట్టామన్నారూ?" అన్నది.

"అది ముద్దు పేరులే" అన్నది మా ఆవిడ.

పిల్లకు తన పేరే పెట్టుకున్నామనే నమ్మకంతో ఆవిడ మాతలోదరిని కొంతకాలం జాస్తి మమకారంతో చూసింది. కాని ఆ మమకారం దక్కలేదు.

"నీ పేరు సుభద్రే, నా పేరూ అదే. నన్ను చిన్నప్పుడు సుబ్బూ అని పిలిచేవాళ్ళు. నువ్వు కూడా అట్లా పిలిస్తేగాని పలకను" అన్నదావిడ

మా పిల్లలిద్దరు కొత్తరకం పిప్పరమెంటును చప్పరించినట్టు "సుబ్బు" అనేమాటను చాలాసార్లు ఉచ్చరించి చూసుకుని, "హె హె హే", సుబ్బు! చుప్పు! సుబ్బు సబ్బు బుబ్బు బుబ్బుబ్బు! బ్బు బ్బు!" అని ఆట మొదలుపెట్టారు.

ఈ ఆట కొంచెంసేపు ఆడాక వాళ్ళు కోతుల్లే ఒకరి నొకరు అనుకరిస్తూ ఆవిడ నెత్తిన చెయ్యి పెట్టి రుద్దుతూ, "సుబ్బూ సుబ్బూ!" అని పిలుస్తూ కలకిలా నవ్వారు.

"చాల్లే ఊరుకోండి! మీకు చిన్నతరం పెద్దంతరం లేదు." అని ఆవిడ వాళ్ళను కసిరింది. వాళ్ళావిడ ఆగ్రహాన్ని లక్ష్యపెట్టలేదు. మొత్తంమీద ఆవిడ వాళ్ళ గౌరవాన్ని సంపాదించలేకపోయింది. ఏ పత్రికలో ఏ ముసలమ్మ బొమ్మ కనిపించినా, "అచ్చు అమ్మమ్మే" అనేవాళ్ళు.

"అమ్మమ్మా! నీకు సినిమాలంటే అంత ఇష్టమైతే సినిమాల్లో వేషం వెయ్యరాదూ?" అనేవాళ్ళు

మా ఆవిడే పిల్లల్ని మందలించేది, బెదిరించది కూడా.

"ఎందుకు వాళ్ళను తిట్టిపోస్తావు?" అన్నాను

"వాళ్ళావిణ్ణి నోటికొచ్చిన మాటల్లా అంటున్నారు పెద్దవాళ్ళం మనం అనిపిస్తున్నామను కుంటుందేమోనని నా భయం."

"అనుకోనీ. అనుకుంటే మన దగ్గిరా ఉండకుండా వెళ్ళిపోతుందనా నీ భయం?"

"ఆవిణ్ణి పంపాలంటే ఇదా పద్ధతి? పిల్లల దగ్గిర లొల్లి అయింది. వాళ్ళు చెడిపోతున్నారని కూడా నాకు భయమే చెప్పొద్దూ? శంభుగాడు మరీ పెచ్చు మీరిపోతున్నాడు."

"అవును వాణ్ణి ఆవిడ చుడిబూ, వెండి చెంబూ అని వైనవైనాలుగా పిలుస్తున్నది. వాడు పోటీపడి ఆవిణ్ణికూడా పైన వైనాలుగా పిలుస్తున్నాడు!"

"ఎక్కడేపిడ వచ్చిపడిందండీ!"

* *

మా పిల్లల్ని నేను అదుపు చెయ్య దలచలేదు మా ఆవిడ చెయ్యలేకపోయింది. కాని వాళ్ళను నిగ్రహించే ఉపాయం మా అత్తగారే కని పెట్టింది.

ఆవిడ వాళ్ళకు నీతికథలు చెప్ప నారంభించింది. ఒక విధంగా ఆవిడది క్లాసికల్ పద్ధతి. నీతికథ లన్నీ ఒక్కొక్క సందర్భాన్ని పురస్కరించుకుని పుట్టాయి. వాటిలో ఉండే నీతిని ఆధారం చేసుకుని ఎవరో ఒకరు తమ ప్రవర్తనను సరిదిద్దుకున్నారు. ఆ తరువాత వాటిని మనం పుస్తకాలలో చదువుకోటం సందర్భశుద్ధి లేకుండా జరిగింది దర్జీవాడి కొడుక్కు మూడో తరగతిలో మిత్రభేదం చెప్పి ఏంలాభం? నీతికథలను సందర్భోచితంగా చెప్పటమే సరి అయిన పద్ధతి అని నా నమ్మకం.

మా అత్తగారు ఆ పద్ధతి అవలంబించింది. ఆవిడ వాటిని కేవలమూ ఆత్మరక్షణార్థం వినియోగించుకున్నది పాత కథలు సందర్భోచితంగా ఉంటే వాటినే చెప్పేది. సందర్భానికి సరిపడే కథ లేనప్పుడావిడ కొత్తవాటిని సృష్టించి చెప్పేది...

ఒక మంచి కథ చెప్పు అమ్మమ్మా అన్నాడు శంభు.

"ఒక మంచి కథ చెప్పు, సుబ్బమ్మా!" అన్నది తలోదరి.

"ఇవాళ ఒక మంచి కథ చెబుతాన్రా." అన్నది మా అత్తగారు—కథ చెప్పాలన్న బుద్ధి తానంతట తనకే కలిగినట్టుగా. "అనగనగా ఒక రాజు కొక కూతురుండేది."






సువాసననూ, తాజాదనాన్ని పూర్తిగా కొని వచ్చుటకు, మీ సంతృప్తి కొరకు మేలైన వర్జీనియా పొగాకులు నిపుణతతో మిశ్రమించబడినవి.

**చిట్టచివరి వరకూ మంచిది!**




గోల్డెన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి-56.

భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో పెద్ద స్వదేశీయ సంస్థ.

"దాని పేరు తలోదరేనా?" అన్నది తలోదరి.

"ఏమో ఏం పేరో వినంతే దాని తల్లి కాస్తా చచ్చిపోయింది అందుచేత రాజు రెండో పెళ్లాం దాన్ని పెంచింది. రెండో పెళ్లానికి చాలా మంది పిల్లలుండేవాళ్ళు. వాళ్ళందరు ఈ తల్లి లేని పిల్లని ఏడిపించేవారు."

"వాళ్ళందరికన్నా ఇది పెద్దదిగా? ఎట్లా ఏడిపించేవాళ్ళు?" అన్నాడు శంభుగాడు.

"పెద్దదాని నేనన్నానేమిటి? చెప్పింది వినక అన్నీ ఊహించుకుంటావేంరా?"

"రెండో పెళ్ళాం పిల్లలంటివిగా, అమ్మమ్మా. మనింటి వెనక రామయ్య పెళ్లాం రెండో పెళ్ళి పెళ్ళాం. రామయ్యకు మొదటి పెళ్ళాం కూతురు రెండో పెళ్ళాంకన్న పెద్దది మేంచూశాం కూడా."

మా అత్తగారు చిక్కులో పడి, "రాజుగారు ఇద్దరు పెళ్ళాలనీ ఒకసారే చేసుకున్నాడు" అన్నది.

"అట్లా చేసుకుంటే జైల్లో పెడతారటమ్మమ్మా! అమ్మ చెప్పింది."

"రాజును ఎవరు జైల్లో పెడతార్రా? రాజు లేదన్నా చెయ్యొచ్చు. కథ వినండి. పాపం, తల్లి లేని పిల్లని సవతి తల్లి, సవితి అన్నలూ అక్కలూ నానా కష్టాలూ పెట్టేవాళ్ళు. పనంతా చేయించేవాళ్ళు. మూకుట్లో చాలీచాలకుండా పాసిన అన్నం పెట్టేవాళ్ళు.

"ఏం? రాజుగారికి తెలియలేదా?"

"రాజుగారింట్లో కూడా మూకుళ్ళుంటాయా?"

"మనింటో మిగిలిన అన్నం పనిమనిషి కూడా వెయ్యమే."

మా అత్తగారు ఈ ప్రశ్నలకు తట్టుకోలేక, "మీరు కథ వింటారా? నవ్వేదన్నా ఎంచూసుకోమన్నారా?" అన్నది.

"వింటాం. వింటాం. చెప్పు. చెప్పు."

మా అత్తగారు పోయిన ఉత్సాహాన్ని మళ్ళీ తెచ్చుకుంటూ, "అప్పు దేమయిందంటే. పాపం, ఆ తల్లిలేని పిల్లకు ఒకనాడు చచ్చిపోయిన తల్లి కల్లో కనిపించి. "అమ్మా విను, నీ సవతి తల్లీ, అక్కలూ, అన్నలూ సరిగ్గా చూసేట్టు నేచేస్తాను. నీ నోట మంచి మాట వచ్చినప్పుడల్లా ఓ ముత్యం రాలుతుంది. ఆ తరవాత నువ్వు సుఖంగా వుంటావు అని చెప్పింది" అని ప్రారంభించింది.

నేను ఆలోచనలన్నీ కట్టిపెట్టి ఆవిడ చెప్పే కథ వినసాగాను కథ చప్పున చూడటానికి పాతదల్లే వున్నా అందులో ఏదో కొత్త అంశం వుంది. అది నవ్వితే నవరత్నాలు కథకాదు. తనను ఏడిపించేవాళ్ళు పాడు పని చేసినా, పాడు మాటలన్నా అనాధ పిల్ల వాళ్ళకు హితబోధ చేస్తుంది. ఆమె నోటినుంచిహితంవచ్చినప్పుడల్లా నోటి నుంచి ఒక పెద్ద ముత్యంరాలుతుంది. వాటిని దురాశాపరులైన సవితల్లీ ఆవిడ పిల్లలూ ఏరుకుంటూ ఉండేవారు.

బహుశ మా అత్తగారి ఉద్దేశం మా పిల్లలకు మంచి మాటలే అనడం నేర్పాలని అయి ఉంటుంది. కాని కథ పూర్తి అయే లోపలనే ఎదుటింటి అంబుజం బయటినుంచి "మామీ" అని పిలిచింది. వెంటనే మా అత్తగారు కథను మధ్యలో వదిలేసి బయటికి వెళ్ళింది. మా చుట్టు పక్కలవాళ్ళూ, మా ఇంటికి వచ్చే వాళ్లూ మా అత్తగారి కంటపడిగాని మా ఆవిడ కంట పడటానికి లేదు? అదీ పరిస్థితి. ఎప్పుడన్నా దారితప్పి ఆవిడకి తెలియని వాళ్ళు వచ్చి, మా ఆవిడతో మాట్లాడి వెళితే, వాళ్ళ పుట్టు పూర్వోత్తరాలన్నీ తల్లికి చెప్పకుండాను ఆవిడ ఇంకే పనీ చేసుకోవటానికి లేదు.

"ఇంటికెవరొచ్చినా ముందు తాను పరుగెత్తుతుంది." అన్నది తలోదరి.

"మన గూఢచారి" అన్నాడు శంభుగాడు.

"కథ పూర్తి చెయ్యకుండా వెళ్ళింది చూడు. నాన్నా, నీకీ కథ వచునా? తరువాత ఏమయింది, నాన్నా?" అన్నది తలోదరి, శంభుగాణ్ణి వెంటబెట్టుకుని నా దగ్గరి కొచ్చి.

"ఏమవుతుంది?" ఆ తల్లిలేని పిల్ల మంచి సలహా చెప్పినప్పుడల్లా దాని నోట ముత్యం రాలుతుంది కాదు? ఆ ముత్యాల కోసం ఆశపడి దాని సవతల్లీ, ఆవిడ పిల్లలూ అవమానమూ ఏవో పాడు మాటలనే వాళ్ళు వాళ్ళు పాడు మాటలనప్పుడూ, పాడు పనులు చేసినప్పుడూ తల్లిలేని పిల్ల, అలా అనకూడదు, జంతువుల్ని పట్టుకుని చావగొట్టేవాళ్ళు, అలా జంతు హింస చెయ్యకూడదు అనేది. ముత్యం రాలేదు. దేవుణ్ణి లంజాకొడుకు. లండ కొడుకు అని తిట్టేవాళ్లు, దేవుణ్ణి అలా తిట్టకూడదు అనేది. ముత్యం రాలేది: ఆపిల్ల మూలంగా వాళ్లు అన్నీ పాపిష్టి పనులే చేసి లక్షలూ, కోట్లూ ముత్యాలు సంపాదించుకున్నారు. చివర కొందరు కలిసి చచ్చి యమధర్మరాజు దగ్గిరికి వెళ్ళినప్పుడు యమధర్మరాజు పాపిష్టి పనులన్నీ చేసినవాళ్ళను స్వర్గానికి పంపించి, మంచి నీతులు చెప్పిన పిల్లను రౌరవ నరకంలో లక్షఏళ్లు కాలమన్నాడు" అని కథ ముగించాను.

అమ్మమ్మ కథ పూర్తిచేసే ఉత్సాహంలో నేను గమనించనేలేదు ఆవిడ అంబుజాన్ని అప్పుడే పంపేసి తిరిగి వచ్చి నేను పూర్తి చేసిన కథ వినసే ఉన్నది కథ పూర్తిఅయాక పిల్లలు "హే హే హే రావురావు నరకం! లక్షేళ్ళు!" అని చాలా ఆనందించారు.

ఆ రోజే మా అత్తగారు తనకు బొంబాయి వెళ్ళాలని ఉన్నట్టు నా భార్యతో అన్నదిట. మా ఆవిడ కావాలన్నదో యాదాలాపంగా అన్నదో గాని, "ఇప్పుడేం పోతావులెస్తూ" అన్నదట. తరవాత నాలుగైదు రోజులకే ఆవిడ బొంబాయి వెళ్ళింది వెళ్ళి నెల దాటింది ఇంతవరకు ఒక ఉత్తరం ముక్కన్నా రాయలేదు ●


ఫోన్ నం. 7008

అందరికి అందుబాటులో
అత్యుత్తమ సాహిత్యం!

విశ్వనాథ సత్యనారాయణ
భ్రమరవాసిని 8.00
సంజీవకరణి 4.00
పాతిపెట్టిన నాణెములు 4.00

సింగరాజు లింగమూర్తి
జీవనగతులు 3.50
వయసువరించిన వెన్నెల 4.00
ఆదర్శాలు-ఆంతర్యాలు 4.00

ద్వివేదుల విశాలాక్షి
వైకుంఠపాళి 5.00

కె.వి.యస్. అచ్యుతవల్లి
పుట్టిల్లు 3.00

ద్వివేదుల సోమనాథశాస్త్రి
కౌటుకరేఖలు 3.00

పాకల రామలక్ష్మి
అర్పణ 4.00

ముద్దంసెట్టి హనుమంతరావు
వేదయాత్రలు 5.00
సహనశీవి 3.00
ఎదురీత 2.00

సూర్యదేవర కాంతాదేవి
బాటసారి 6.00
పాణిగ్రహణం 5.00
రక్తతిలకం 5.00

యద్దనపూడి సులోచనారాణి
అనురాగ మందిరం 4.00

గుంటి సుబ్రహ్మణ్యశర్మ
జయాపజయములు 8.00

గాయత్రీ పబ్లికేషన్స్
ఏలూరురోడ్ విజయవాడ-2